ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన అధికారులు



బోడుప్పల్: మేడిపల్లి మండలంలోని బోడుప్పల్ సర్వేనంబర్-63లో గల ప్రభుత్వ స్థలం, అసైన్డ్ ల్యాండ్‌ను కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ హసీనను ఆదేశించారు. అలాగే అసైన్డ్ ల్యాండ్‌ను పరిశీలించి తహసీల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

బోడుప్పల్: చెంగిచర్లలోని ద్వారకానగర్ ఫేస్-1లో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ సీసీ రోడ్డు పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు బింగి జంగయ్యయాదవ్, కొత్త చందర్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు కుర్రి శివశంకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా ఆది జాంబవ్ మహరాజ్ జయంతి



కుషాయిగూడ: ఉప్పల్ నియోజకవర్గ మాదిగ జాగృతి సంఘం ప్రతినిధులు హెచ్‌బీకాలనీలో ఆది పురుషుడు ఆది జాంబవ్ మహరాజ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆది జాంబవ్ మహరాజ్ దేవ దేవుడని, భూమికే మొదటి ఆదిపురుషుడని కొనియాడారు. కార్యక్రమంలో ఏర్పుల లక్ష్మీనారాయణ, రాజు ప్రకాశ్, అశోక్, నర్సింగ్, శివ, రాజ్‌కమల్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో అభివృద్ధి పనులు

మల్కాజిగిరి: ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. ఓల్డ్ మల్కాజిగిరి, ఎస్పీనగర్‌లో సీసీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సఫిల్‌గూడ లేక్ పార్కులోని వినాయక నిమజ్జనఘాట్ ఆధునీకరణకు రూ 1.5 కోట్లు మంజూరయ్యాయని, ఈసారి నిమజ్జనానికి మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈ నవీన్, జలమండలి మేనేజర్ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు కిట్ల పంపిణీ

గౌతంనగర్: గోపాల్‌నగర్ సామాజిక భవనంలో కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా సిబ్బందికి మరో వారం రోజుల్లో అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బైరు అనిల్, శానిటేషన్ జవాన్లు అలీ, నవాజ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మల్కాజిగిరి: ఎన్ఎండీసీ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. అధికారులతో కలిసి శుక్రవారం కాలనీలో పర్యటించారు. పురాతన డ్రైనేజీతో ఇబ్బందులు పడుతున్నామని, అంతర్గత రోడ్లు దెబ్బతిన్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ స్పందిస్తూ వరద ముంపు సమస్య పరిష్కారానికి బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపడుతామన్నారు. డీఈ లౌక్య, ఏఈలు శ్రీకాంత్, మేనేజర్ తేజస్విని, కాలనీవాసులు గోపీనాథ్, వెంకట్‌రెడ్డి, గణేశ్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలి

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

లక్డీకాపూల్ : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లోని ఎస్సీ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించాలని, అలాగే ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు విడుదల చేయాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బేగంపేట, రామంతాపూర్ హెచ్‌పీఎస్‌లలో ఐసీఎస్ఈ విద్యార్థులకు మార్చిలో విద్యా సంవత్సరం మొదలవుతున్నప్పటికీ ఎస్సీ విద్యార్థులకు ఆగస్టు ముగిసేవరకు కూడా పాఠ్య పుస్తకాలు అందడం లేదని మార్చిలోనే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని, 2021-22 నుంచి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో నవజాత శిశువు మృతి

స్టాఫ్ నర్సు నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆందోళన

డాక్టర్, నర్సుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



నవజాత శిశువు

మల్లాపూర్: నవజాత శిశువు మృతి చెందిన ఘటన మల్లాపూర్ సూర్యనగర్‌లోని అర్బన్ ప్రాథమిక ఆస్పత్రిలో శుక్రవారం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా బీజేనేపల్లి మండలం వడ్డేమాను గ్రామానికి చెందిన గుడిసె శివ, కవిత దంపతులు బతుకుదెరువు కోసం మల్లాపూర్ శక్తిసాయినగర్‌లో అద్దెకు ఉంటున్నారు. కవిత (22) మల్లాపూర్ ప్రభుత్వాస్పత్రిలో డెలివరీ కోసం గురువారం సాయంత్రం 5 గంటలకు రాగా స్టాఫ్ నర్సు సైదా అడ్మిట్ చేసుకుంది. నార్మల్ డెలివరీ అవుతుందని 2 ఇంజిక్షన్లు ఇచ్చి కొద్దిసేపు వాకింగ్ చేయాలని చెప్పింది. రాత్రి 10 గంటలకు ఆపరేషన్ థియేటర్‌కి కవితను తీసుకువెళ్లారు. స్టాఫ్ నర్సు ఒక్కరే డెలివరీ చేయగా పాప పుట్టిందని కుటుంబ సభ్యులకు చెప్పింది. కానీ వారికి అనుమానం వచ్చి శిశువు ఏడవడం లేదని స్టాఫ్ నర్సుని నిలదీశారు. దీంతో మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తీసుకువెళ్లాలని సూచించగా 108 అంబులెన్స్‌లో అర్ధరాత్రి 1.40 కి తీసుకువెళ్లారు. అక్కడి వైద్యులు శిశువును పరీక్షించగా అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. దీంతో మళ్లీ మల్లాపూర్ ప్రభుత్వాస్పత్రికి వచ్చి డాక్టర్, సాఫ్ నర్సును నిలిదీశారు. డాక్టర్ వినోద్‌కుమార్‌ను ఈ విషయమై వివరణ కోరగా శిశుఉ ఉమ్మా నీరు మింగి చనిపోయిందని బదులిచ్చాడు. కాగా స్టాఫ్ నర్సు నిర్లక్ష్యం వల్లే పాపా చనిపోయిందని శిశువు తండ్రి శివ ఆరోపించారు. డాక్టర్, స్టాఫ్ నర్సుపై వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కుటుంబ సభ్యులు, బంధువుల ఆందోళన

శిశువు మృతి చెందడంపై కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టారు. డాక్టర్, స్టాఫ్ నర్సుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న స్థానికులు నెమలి అనిల్‌కుమార్, సూర్గం శివ, అశోకగౌడ్ డాక్టర్‌ను నిలదీశారు. ఘటనా స్థలానికి నాచారం ఇన్‌స్పెక్టర్ రుద్వీర్‌కుమార్, ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి వచ్చి కుటుంబ సభ్యులకు నచ్చజెప్పారు. నిర్లక్ష్యం చేసిన డాక్టర్, స్టాఫ్ నర్సుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నాచారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారిని సస్పెండ్ చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్యప్రసాద్ జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ సత్యావతికి ఫిర్యాదు చేశారు.



వైద్యుడిని నిలదీస్తున్న కుటుంబ సభ్యులు, స్థానికులు



జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వోకు ఫిర్యాదు చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

మౌలిక వసతుల కల్పనకు కృషి



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ మీనాఉపేందర్‌రెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.44.2 లక్షల వ్యయంతో యాప్రాల్ రాఘవ కల్యాణ్ పార్కు ప్రహరీ, డిఫెన్స్ కాలనీలో సీసీ రోడ్డు సబ్ లైన్స్, భరణికాలనీ శ్మశానవాటిక ప్రహరీ పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ ఈఈ లక్ష్మణ్, ఏఈ సృజన, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాంరెడ్డి, అంజయ్య, జేపీసీ వెంకన్న, జీకే.హన్మంతరావు, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, శివగౌడ్, శంకర్‌రావు, లక్ష్మణ్‌యాదవ్, హేమంత్ పటేల్, రమేశ్, సాయిగౌడ్, సుమన్‌గౌడ్, నవీన్, బాలరాజు, సుమన్‌సింగ్, గంగాధర్, వాసు, రాజశేఖర్, వంశీ, బాలకృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు వేగవంతం చేయాలి



మేయర్, కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్‌లో పెండింగ్ పనులు వేగవంతం చేయాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కోరారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆర్‌వీ. కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శివసాయినగర్ నుంచి కుషాయిగూడ డీమార్ట్ వరకు మొదటి విడత బాక్స్ డ్రైన్ పనులు పూర్తి చేసి డీమార్ట్ నుంచి సాయినగర్, కృష్ణారెడ్డినగర్ వరకు రెండోవిడత పనులు ప్రారంభించాలని కోరారు. అలాగే కుషాయిగూడ, నాగర్జుననగర్ కాలనీ, ఇందిరానగర్, పెద్ద చర్లపల్లి, చిన్న చర్లపల్లి, ఫుకట్‌నగర్, భరత్‌నగర్ కాలనీల్లో పెండింగ్ పనులతో పాటుగా చర్లపల్లిలో శ్మశానవాటిక పనులు వేగవంతం చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. స్పందించిన మేయర్, కమిషనర్ సకాలంలో పనులు పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలిస్తామని హామీనిచ్చినట్లు ఆమె తెలిపారు.

రోడ్డు మరమ్మతుల పరిశీలన



ప్యాచ్ వర్క్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్

రామంతాపూర్ : రోడ్డు సేఫ్టీ పనుల్లో భాగంగా ఆలయాల ప్రధాన రహదారుల్లో చేపట్టిన బీటీ సీసీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు శుక్రవారం పరిశీలించారు. రానున్న బోనాల పండుగ, వినాయక చవితి పర్వదినాలను పురస్కరించుకుని భక్తులకు ఇబ్బందుల్లేకుండా పనులు చేపట్టామని, అలాగే ఆలయాల వద్ద తాగునీరు, తదితర సౌకర్యాలకు ఆలయాల కమిటీలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సూపరింటెండెంట్ ఇంజినీర్ అశోక్‌రెడ్డి, ఇ. హరిలాల్, డీఈ నాగమణి, ఏఈ సాయి కిరణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, బీజేపీ నేత వేముల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



గౌతంనగర్‌లో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌లో కార్పొరేటర్ సునీత తదితరులు

గౌతంనగర్: పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటేనే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ అన్నారు. వర్షాకాలం ముందస్తు శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం నిర్వహించారు. ఆమె హాజరై ప్రారంభించి మాట్లాడారు. సీజనల్ వ్యాధులు సంభవిస్తే వెంటనే సమీపంలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మేకల రాముయాదవ్, బైరు అనిల్, శానిటేషన్ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



మార్కెట్‌లో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ సుదర్శన్

'స్వచ్ఛభారత్ మిషన్'..

కుషాయిగూడ: 'స్వచ్ఛభారత్ మిషన్'లో భాగంగా కుషాయిగూడ కూరగాయాల మార్కెట్ వద్ద 'సఫాయి అప్రా ఓ బీమారి హటవో' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్ వ్యాపారులు, కొనుగోలుదారులకు వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది రాజన్, సుధీర్, రామకృష్ణ, అశోక్, లక్ష్మి, మార్కెట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

వ్యాయామంతో మానసిక ప్రశాంతత



వ్యాయామం చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: వ్యాయామంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం స్నేహపురికాలనీ పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యాయామం చేసిన తర్వాత కూర్చునేందుకు కార్పొరేటర్ సొంత ఖర్చులతో 3 బెంచీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు కేజీఎస్ రెడ్డి, భూపాల్‌రెడ్డి, యాదవ రెడ్డి, వెంకటస్వామి, పటేల్, వేణుగోపాల్, జ్ఞానేశ్వరూప్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రత్నకర్, రమేశ్, శ్రీనివాస్, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మనోభావాలు దెబ్బతీసేలా చర్యలు ఉండొద్దు



అభిప్రాయాలు తెలుసుకుంటున్న మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి

అల్వాల్: ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా అధికారుల చర్యలు ఉండవద్దని మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి అన్నారు. మచ్చబొల్లారంలో డంపింగ్‌యార్డు నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ 2 నెలలుగా సుమారు 50 కాలనీ ప్రతినిధులు ఆందోళన చేస్తున్నారు. శుక్రవారం ఆమె మచ్చబొల్లారం వచ్చి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా, జాయింట్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్డీఓ శ్యాంప్రసాద్, డీసీ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రాములు తదితరులు డంపింగ్ యార్డు వద్దకు వచ్చి వివరాలు తెలిపారు. డంపింగ్‌యార్డు నిర్మాణం మున్సిపల్ పరిధిలో ఉందని తాము ఎలాంటి చర్యలు తీసుకోలేమని తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ..హిందూ శ్మశానవాటిక కోసం దాతలు ఇచ్చిన స్థలాన్ని జీహెచ్ఎంసీ అధికారులు చెత్త డంపింగ్ కోసం ఉపయోగించడం సబబు కాదన్నారు. సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆమె కోరారు. కార్యక్రమంలో పలు కాలనీల ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

లోకయుక్తాను ఆశ్రయించిన ఉప్పల్ భగాయత్ అసోసియేషన్



రామంతాపూర్ : ఉప్పల్ భగయాత్ హెచ్ఎండీఏ లే ఔట్‌లోని సమస్యలు, అలాగే రైతుల నుంచి భూమి సేకరించి లే ఔట్ చేసే సమయంలో పలు సౌకర్యాలు కల్పిస్తామని హెచ్ఎండీఏ హామీ ఇచ్చి విస్మరించిందని ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ శుక్రవారం లోకాయుకాలో ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు మేకల మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ భగాయత్‌ను హెచ్ఎండీఏ లే అవుట్ చేసి పట్టాదారులకు ప్లాట్లు కేటాయించి మిగిలినవాటిని వేలం ద్వారా విక్రయించి వేల కోట్లు సంపాధించి సౌకర్యాలు మాత్రం కల్పించలేదన్నారు. హెచ్ఎండీఏ లే ఔట్ ఫైల్‌ను జీహెచ్ఎంసీకి అప్పగించామని ఏమైనా సమస్యలు ఉంటే జీహెచ్ఎంసీని సంప్రదించాలని హెచ్ఎండీఏ చెప్పడంతో పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులను సంప్రదించిన పట్టించుకోవడం లేదన్నారు. దీంతో గత్యంతరం లేకే లోకాయుక్తాను ఆశ్రయించామని తెలిపారు. సభ్యులు శ్రీనివాస్‌రావు, సంగమేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామకృష్ణ, సుభాన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీహరి, నరేంద్ర చౌదరి, చిరంజీవి, అంజిరెడ్డి, వినోద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

మల్లాపూర్: నెహ్రూనగర్ కాలనీలో రూ. 5.50 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. జలమండలి మేనేజర్ వేణుగోపాల్, స్థానిక నేతలు బోదాసు లక్ష్మీనారాయణ. నాగారం బాబు. బోదాసు నరేశ్, చంద్రశేఖర్, మల్లేశ్‌గౌడ్, రమణ, లింగం, శ్రీనివాస్, అంజి, రాజేశ్, రాజు, కుమార్ పాల్గొన్నారు.

నూతన ఎంఎంటీఎస్ స్టేషన్ల ఏర్పాటుపై హర్షం

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్, లయోలా కాలేజీ వద్ద నూతన ఎంఎంటీఎస్ స్టేషన్ల ఏర్పాటుపై ఎంఎంటీఎస్ ట్రావెల్లర్స్ అసోసియేషన్, స్టేషన్ సాధన కమిటీ సభ్యులు మురళీకృష్ణ, నూర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఆనంద్‌బాగ్, లయోలా కాలేజీ వద్ద నూతన ఎంఎంటీఎస్ స్టేషన్ల ఏర్పాటుకు రైల్వే విభాగం ఆమోదం తెలిపిందన్నారు. త్వరగా స్టేషన్ల నిర్మాణం ప్రారంభిస్తే చర్లపల్లి స్టేషన్ నుంచి దూరం ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బందులు తగ్గుతాయన్నారు. స్టేషన్ల ఏర్పాటుకు సహకరించిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, భరద్వాజ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అధిక జనాభాతో వ్యవసాయ రంగంపై ఒత్తిడి

ఉప్పల్: అధిక జనాభాతో వ్యవసాయ రంగంపై ఒత్తిడి పెరుగుతుందని జనాభా నిపుణుడు అర్థశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఎస్.రాజశ్రీ అన్నారు. ఉప్పల్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో ఎస్ఎస్ఎస్, అర్థశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా ధోరణులు, స్థిరమైన అభివృద్ధిపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. జనాభా విద్య ప్రాముఖ్యత, జాతీయ ప్రణాళికలో దాని పాత్రపై ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్ ప్రసంగించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవిప్రసాద్, ఎస్ఎస్ఎస్ అధికారి విశ్వనాథ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోనాలకు సౌకర్యాలు కల్పించాలి

ఉప్పల్: ఉప్పల్‌లో బోనాల సందర్భంగా భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలని కోరుతూ ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్లు రజిత పరమేశ్వర్‌రెడ్డి, స్వర్ణరాజ్ శివమణి, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, తదితరులు ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, విద్యుత్ లైట్లు, తాగునీరు రోడ్లు తదితర సౌకర్యాలను కల్పించాలని కోరగా జడ్‌సీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

డ్రైనేజీ రీమోడలింగ్ చేయాలని వినతి

అల్వాల్: వెంకటాపురం డివిజన్ సుభాష్‌నగర్‌లో పాడైన డ్రైనేజీలను రీమోడలింగ్ చేయాలని కోరుతూ బస్తీవాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అనిల్‌కిశోర్, బస్తీవాసులు ప్రభాకర్, ఆనంద్‌రావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్ల పూడ్చివేత

ఉప్పల్: స్పెషల్ టీమ్‌తో గుంతల రోడ్లను పూడ్చి వేస్తున్నామని జీహెచ్ఎంసీ ఎస్ఈ అశోక్‌రెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని రాఘవేంద్ర నగర్‌లో జీహెచ్ఎంసీ రోడ్ సేఫ్టీని శుక్రవారం ప్రారంభించారు. గుంతల రోడ్లను సిమెంట్, కాంక్రీట్‌తో ప్యాచ్ వర్క్స్ పనులు చేపట్టారు. కార్యక్రమంలో ఈఈ హరీలాల్, డీఈ వెన్నెల్‌గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేధార్, బీఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్. వికాస్, రోషిరెడ్డి, వెంక టేశ్వరరెడ్డి, మనోజ్, మాణిక్, ప్రభు, సతీశ్, జగన్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

కాప్రా: కాప్రా సర్కిల్ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో దోమల నివారణపై విజయ స్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ రమేశ్ మాట్లాడుతూ.. నీరు నిల్వ ఉన్న చోట లార్వా ద్వారా 10 నుంచి 12 రోజుల్లో దోమలు ఉత్పత్తి చెందుతాయన్నారు. వీటిద్వారా డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల బారినపడే ప్రమాదం ఉంటుందన్నారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రాజేశ్వర్, డైరెక్టర్ వీణ, ప్రిన్సిపాల్ వెంగబాబు, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్ డీసీగా జకియా సుల్తానా



మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ డీసీ గోధుమల రాజు ఉప్పల్ సర్కిల్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో యూసఫ్‌గూడ సర్కిల్ డీసీగా పనిచేస్తున్న జకియా సుల్తానాను బదిలీ చేశారు. నూతన డిప్యూటీ కమిషనర్ సోమవారం బాధ్యతలు తీసుకోనున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: మరమ్మతుల కారణంగా శనివారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వేణుగోపాల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రాఘవేంద్ర కాలనీ, సాయి మారుతీనగర్, లక్ష్మీనగర్ (హుడా), కేశవనగర్, బృందావన్ కాలనీలు, అలాగే మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరస్వతీనగర్, శ్రీనగర్, విజయపురి కాలనీ, శ్రీలక్ష్మీనగర్, ఉదయ్‌నగర్, అశోక్‌నగర్, ప్రశాంత్‌నగర్ కాలనీలు.

రామంతాపూర్ : మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ లావణ్య తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విశాల్ బిల్డింగ్, గణేశ్‌నగర్, అరోరా కాలేజ్, గుప్తా గార్డెన్, బ్రహ్మంగారి గుడిలైన్ సాయి గార్డెన్, దూరదర్శన్ కేంద్రం తదితర ప్రాంతాలు. అలాగే గోకలయ్యనగర్‌లోని ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రగతినగర్, రామంతాపూర్ మెయిన్ రోడ్డు, డీమార్ట్, మెట్లగల్లి, ఇందిరానగర్ హెచ్‌పీ గ్యాస్, బజాజ్ ఎలక్ట్రానిక్, నెహ్రూనగర్, పూనమ్ భవన్ కలిగి క్రోమా, బిల్డింగ్స్, రిలయన్స్ రామంతాపూర్ హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆమె కోరారు.

చర్లపల్లి సబ్‌స్టేషన్-2 పరిధిలో..

కుషాయిగూడ: చర్లపల్లి సబ్‌స్టేషన్-2 పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ టి. బాలరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయినగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని ఎంఆర్‌ఆర్‌కాలనీ, నాగర్జుననగర్ కాలనీ రోడ్డు నంబర్లు 1-6, శ్రీరాంబేకరీ, చక్రిపురం మెయిన్‌రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

ఎస్ఎండీసీ ఫీడర్ పరిధిలో..

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్ 11 కేవీ ఎన్ఎండీసీ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు. 11 కృపానంద్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు. ఆర్‌కేనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

వసంతపురి సబ్‌స్టేషన్ పరిధిలో..

11 కేవీ గీతాభవానీనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 10.30 గంటల వరకు. దయానంద్‌నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 2.30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ గోపాల్ తెలిపారు.

గౌతంనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

11 కేవీ హనుమాన్‌పేట్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు. 11 కేవీ ఐఎస్‌నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 సాయంత్రం 5.30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ చంద్రశేఖర్ తెలిపారు.

హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ పరిధిలో..

అల్వాల్: మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. హకీంపేట సబ్‌స్టేషన్ 11 కేవీ హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు హకీంపేట ఎయిర్ ఫోర్స్ ఏరియా ఆర్మీ ప్రాంతం. 11 కేవీ తుర్కపల్లి ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మా సంతోషి కాలనీ, తుర్కపల్లి, కలాసిగూడ, రాధాసత్సంగ్, బ్లూబర్డ్స్ కాలనీ, రైల్వే కాలనీలు.

వాజ్‌పేయినగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

వాజ్‌పేయినగర్ సబ్‌స్టేషన్ 11 కేవీ ఆర్‌కేపురం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు ఆర్‌కేపురం, బాలాజీ కాలనీ, శ్రీ కాలనీ, జీకేకాలనీ, అంతయ్యకాలనీ, సంతోష్ కాలనీ ప్రాంతాలు.

రామిరెడ్డినగర్ ఫీడర్ పరిధిలో..

ఉప్పల్: రామిరెడ్డినగర్ 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు సాయికృష్ణాకాలనీ, కేటీఆర్‌నగర్, వెంకటసాయినగర్, బాలకృష్ణానగర్, శ్రీరామ కాలనీ, గాంధీనగర్ రోడ్ నంబర్-3, అలాగే లక్ష్మీనారాయణ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు భరత్‌నగర్, శ్రీరామకాలనీ, అరవిందనగర్, టీవీ కాలనీ, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో కరంట్ ఉండదని ఏఈ బి. కిరణ్ కుమార్ తెలిపారు.